ప్రజాశక్తి
మంగళవారం 14 మే 2024 8 పేజీలు
గుంటూరు పల్నాడు

పల్నాడులో రణం

- పలుచోట్ల టిడిపి, వైసిపి బాహాబాహి - ఘర్షణల మధ్య పోలింగ్
- ఉదయం నుంచి రాత్రి వరకు కొనసాగిన ఉద్రిక్తతలు
- రాత్రి వరకూ కొనసాగిన క్యూ - ఓటెత్తిన జనం

నరసరావుపేటలో కర్రలు, రాడ్లు పట్టుకుని వెళ్తున్న టిడిపి శ్రేణులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

సార్వత్రిక ఎన్నికల పోలింగ్ సోమవారం ఉదయం నుంచి రాత్రి పొద్దుపోయే వరకూ కొనసాగింది. పోలింగ్ ఉదయం మందకొడిగా ప్రారంభం అయినా మధ్యాహ్నం తరువాత వేగం పుంజుకుంది. గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని 14 నియోజకవర్గాల్లో ఉదయం 7 గంటలకే ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు వచ్చారు. మహిళలు, యువత పెద్ద సంఖ్యలో తరలిరావడం కన్పించింది. ఉదయం నుంచి సాయంత్రం 6 గంటల వరకూ నమోదు అయిన పోలింగ్ 75 శాతంగా నమోదు అయినట్టు అధికారులు తెలిపారు. రాత్రి 12 గంటల వరకూ పలు కేంద్రాల్లో పోలింగ్ జరుగుతున్నందు వల్ల ఇంకా పోలింగ్ శాతం పెరిగే అవకాశం ఉందని ఈవివరాలు మంగళవారం వెల్లడిస్తామని అధికారులు వెల్లడించారు. సాయంత్రం 6 గంటల వరకు భారీగా క్యూలైన్లలో ఉండటంతో వారికి స్లిప్పులు ఇచ్చి పోలింగ్‌ను కొనసాగించారు. కొన్ని చోట్ల ఈవిఎంలు మొరాయించినా వెంటనే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద కనీససౌకర్యాలు కల్పించలేదని ఎండ తీవ్రత వల్ల మహిళలు,వృద్దులు తీవ్ర ఇక్కట్లకు గురయ్యారు.

పోలింగ్ సందర్భంగా టిడిపి, వైసిపి పోటాపోటీగా వ్యవహరించడంతో గుంటూరు, పల్నాడుజిల్లాల్లో ఘర్షణలు తలెత్తాయి. పల్నాడులో తీవ్ర ఘర్షణలు ఇతర ప్రాంతాల్లో చెదురుమదురు ఘటనలు తలెత్తాయి.

▶ 2లో

రెంటచింతలలోని పోలింగ్ కేంద్రం వద్ద ఘర్షణలో క్షతగాత్రులు

రెంటచింతల మండలం రెంటాలలో మంటల్లో టిడిపి అభ్యర్థి బ్రహ్మారెడ్డి కారు



సత్తెనపల్లిలో..

అచ్చంపేట, కొత్తపల్లి గ్రామాల్లో టిడిపి-వైసిపి ఘర్షణలో క్షతగాత్రులు

కొత్తగణేశునిపాడులో ధ్వంసమైన వాహనాలు



నరసరావుపేట మల్లమ్మ సెంటర్‌లోదహనమవుతున్న టిడిపికి చెందిన వారి కారు

గుజ్జనగుండ్ల పాలిటెక్నిక్ కళాశాల వద్ద టిడిపి. వైసిపి కార్యకర్తల మధ్య వాగ్వావాదం

కొత్తగణేశునిపాడులో భయానకం

యాదవ, రజక సామాజిక తరగతుల ఇళ్లల్లోకి వెళ్లి కర్రలు, రాడ్లతో చితకబాదిన పెత్తందార్లు

ప్రజాశక్తి-పిడుగురాళ్ల : మాచవరం మండంలంలోని కొత్తగణేశునిపాడులో ఎన్నికల వివాదాలు దారుణరూపం దాల్చాయి. సోమవారం రాత్రి పెత్తందారీ సామాజిక తరగతికి చెందిన కొందరు గ్రామంలో యాదవ, రజక సామాజిక తరగతులకు చెందిన ఇళ్లపై కర్రలు, రాడ్లతో దాడులకు తెగబట్టారు. కనిపించిన వారిని కనిపించినట్లు చితకబాదారు. ఈ భయానక వాతావరణంతో భీతిల్లిన కొందరు పొలాల దారిలో పరారయ్యారు. దీంతో ఆ ప్రాంతంలోని ద్విచక్రవాహనాలు, ఆటోలు, జెసిబిని దుండగులు ధ్వంసం చేశారు. పోలీసులు సైతం ఆ ప్రాంతంలోకి వెళ్ళకపోవడంతో మహిళలు, వృద్ధులు చిన్నారులు బిక్కుబిక్కుమంటూ ఉన్నారు. సుమారుగా 100-150 మందికి పైగా గ్రామంలో తిరుగుతూ దాడులకు తెగబడ్డారు.

గుంటూరు జిల్లాలో 70.34శాతం పోలింగ్

ప్రజాశక్తి-గుంటూరు : గుంటూరు జిల్లాలో సోమవారం సార్వత్రిక ఎన్నికల్లో పోలింగ్ ముగిసే సమయానికి 70.34 శాతం ఓట్లు పోల్ అయ్యాయి. నిర్దేశిత సమయం సాయంత్రం 6 గంటల తర్వాత పోలింగ్ కేంద్రానికి చేరుకొని క్యూలో ఉన్న వారికి ఓటు హక్కు కల్పించటంతో వారి వివరాలు తెలియాల్సి ఉంది. ఉదయం 6 గంటల నుండే పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరారు. మధ్యాహ్నం వరకూ పెద్ద ఎత్తున క్యూలు కొనసాగాయి.

నియోజకవర్గాల వారీగా పోలింగ్ శాతం ఇలా...

తాడికొండ	84.38	ప్రత్తిపాడు	76.82
మంగళగిరి	79.02	గుంటూరు వెస్ట్	66.24
పొన్నూరు	80.07	గుంటూరు ఈస్ట్	70.02
తెనాలి	75.00	జిల్లా మొత్తం	75.74

గుంటూరులో దొంగ ఓట్ల కలకలం

పలు కేంద్రాల్లో టిడిపి, వైసిపి మధ్య ఘర్షణ

ప్రజాశక్తి-గుంటూరుజిల్లా ప్రతినిధి

గుంటూరునగరంలో సోమవారం జరిగిన పోలింగ్‌లో ఒకరి ఓటును మరొకరు వేస్తున్నారనే వివాదంపై పలు చోట్ల ఘర్షణలు జరిగాయి. దొంగ ఓట్లు పోలవుతున్నాయని వైసిపి పశ్చిమ అభ్యర్థి విడదల రజని ఈమేరకు అధికారులటకు ఫిర్యాదు చేశారు. కొంతమంది మహిళలను ఎంపిక చేసుకుని సీరా స్థానంలో నెయిల్ పాలిష్,సిరా తొలగించే రసాయనాలు వాడి దొంగ

▶ 2లో

ఓటు వేసిన ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ సోమ వారం తన ఓటు హక్కు విని యోగించుకున్నారు. తన కుటుంబ సభ్యులతో కలిసి స్థానిక మదర్ థెరిస్సా కాలనీలోని 139వ పోలింగ్ బూత్‌లో ఓటు వేశారు. చిలకలూరి పేట నుంచి కూటమి అభ్యర్థి ప్రత్తి పాటి పుల్లారావు భార్య వెంకట కుమారి, కుమార్తె డాక్టర్ స్వాతి తమ ఓటు హక్కు వినియోగించు కున్నారు. పండరీపురంలోని భారత రత్న ఇందిరాగాంధీ పబ్లిక్ హైస్కూ ల్‌లో ఏర్పాటు చేసిన 149 పోలింగ్ కేంద్రంలో వారిద్దరు ఓటేశారు. తెలుగుదేశం పార్టీ ఆం ధ్రప్రదేశ్ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి మల్లెల రాజేష్ నాయుడు తన ఓటు హక్కు విని యోగించు కున్నారు. చిలకలూరిపేటలోని అంకమ్మ పార్కు వద్ద గల మునిసిపల్ పాఠశాలలో ఆయన ఓటు వేశారు.

ప్రజాశక్తి-పెదకూరపాడు

పల్నాడు జిల్లాలో తెలుగుదేశం పార్టీ విజ యం సాధిస్తుందని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు, పెదకూర పాడు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. సోమవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలోని 165 పోలింగ్ కేం ద్రంలో తన ఓటు హక్కును శ్రీధర్ వినియోగించుకున్నాడు. ఆయనతో పాటు కుటుంబ సభ్యులు కూడా ఓటు వేశారు.

హత్యాయత్నం, దాడి చేసిన వారిని శిక్షించాలి

జీవి ఆంజనేయులు డిమాండ్

ప్రజాశక్తి-వినుకొండ

నూజెండ్ల జడ్పిటిసి భర్త జెడ్డా రామయ్య పై, టిడిపి కార్యకర్తలపై హత్యాయత్నానికి పాల్పడిన వైసిపి దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని వినుకొండ అసెంబ్లీ నియోజకవర్గ ఎన్డీఏ కూటమి అభ్యర్థి జీవి ఆంజనేయులు డిమాండ్ చేశారు. ఘర్షణలో తీవ్రంగా గాయపడి వినుకొండ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న జడ్పిటిసి భర్త జెడ్డా రామయ్య, రెడ్డి కొత్తూరు గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్తలు దగ్గుపాటి వెంకట్రావు, లింగయ్య, వెంకటసుబ్బయ్య, జెడ్డా వెంకటేశ్వర్లు సోమవారం రాత్రి మాజీ ఎమ్మెల్యే మక్కిన మల్లికార్జునరావుతో కలిసి పరామర్శించారు. సందర్భంగా జీవి ఆంజనేయులు మాట్లాడుతూ రెడ్డి కొత్తూరు పోలింగ్ బూత్ వద్ద వైసిపి దుండగులు టిడిపి నాయకులు, కార్యకర్తలపై దాడి చేసి అత్యాయత్నానికి పాల్పడ్డారని అన్నారు. జడ్పిటిసి భర్త రామయ్య ను చంపాలనే ఉద్దేశంతో తన కార్ని రాళ్లతో ధ్వంసం చేసి గాయపరచడం జరిగిందన్నారు. నిన్నటి వరకు ఉన్న వైసిపి ఎమ్మెల్యేలు జిల్లాలో అనేక దుర్మార్గాలకు పాల్పడి అరాచకాలు సష్టించారని, వినకొండ నియోజకవర్గం లో చెప్పరాపురం, జంగాలపల్లి, గుట్లపల్లి, కొత్త నాగిరెడ్డిపల్లి, ఉప్పలపాడు, అప్పాపురం తదితర గ్రామాల్లో వైసీపీ శ్రేణులు ఘర్షణలకు పాల్పడ్డారని అన్నారు. పల్నాడు జిల్లాలోని మాచర్లలో వైసిపి దుండగులు అతి కిరాతకానికి పాల్పడ్డారన్నారు. పోలింగ్ బూత్ లో కూటమి ఏజెంట్లను బెదిరించినప్పటికీ లొంగకుండా వైసిపి దౌర్జన్యాలను అడ్డుకున్నారన్నారు. గుట్లపల్లి ఎస్సై కాలనీవాసులను వైసీపీ శ్రేణులు వెంటపడి దాడి చేశారని అన్నారు. జూన్ 4 తర్వాత రానున్నది ఎన్డీఏ ప్రభుత్వం అని, అరాచకాలుకు పాల్పడ్డ వైసిపి దుండగులు మూల్యం చెల్లించుకోక తప్పదని అన్నారు. వినుకొండ నియోజకవర్గంలో వైసిపి వర్గీయులు చేసిన దాడులను, దుర్మార్గాలపై జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేయడం జరిగింది అన్నారు. మాజీ ఎమ్మెల్యే మట్టిని మల్లికార్జునరావు మాట్లాడుతూ జంగాలపల్లి లో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఘర్షణ వాతావరణ ని సష్టించారని అన్నారు. ఓటమి భయంతో నియోజకవర్గంలోని అనేక గ్రామాల్లో పోలింగ్ బూత్ల వద్ద గొడవలు సష్టించేందుకు ప్రయత్నించారని అయితే టిడిపి శ్రేణులు తగిన విధంగా అడ్డుకున్నారని అన్నారు. జడ్పిటిసి భర్త రామయ్య పై దాడి చేసి తన కారులు ధ్వంసం చేసి నలుగురు టిడిపి కార్యకర్తలు తీవ్రంగా గాయపరిచిన వైసిపి దుండగులను అధికారులు కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. జనసేన నాయకులు నాగ శ్రీను రాయల్, న్యాయవాదులు, టిడిపి జనసేన బిజెపి నాయకులు ఉన్నారు.

పల్నాడులో రణం

(మొదటిపేజీ తరువాయి)

రెంటచింతల, కారండిపూడి, నకరికల్లు మండలాలలో ఈవిఎంలను ధ్వంసం చేశారు. తుమృకోట, జెట్టి పాలెం, పాల్వాయి గేటు గ్రామాలలో ఈవిఎంలు ధ్వంసం చేయగా ప్రత్యామ్నాయ ఈవీయంలో ఏర్పాటు చేసి పోలింగ్ కొనసాగించారు. నకరికల్లు మండలంలో గుండ్లపల్లి, కారంపూడి మండలం ఒప్పిచర్లలో ఘర్షణ చోటు చేసుకోవడంతో ఈవిఎం ను పగలగొట్టారు. వైసిపి-టిడిపి మధ్య తీవ్ర రూపంలో ఘర్షణలు జరిగి పలు ప్రాంతాల్లో ఇరు వర్గాల వారు గాయపడ్డారు. రెంటచింతల మండలం రెంటాల గ్రామంలో టిడిపి అభ్యర్థి జూలకంటి బ్రహ్మరెడ్డి వాహనాన్ని వైసిపి నాయకులు తగులబెట్టారు. నర్సరావుపేటలో టిడిపి, వైసిపి అభ్యర్థులు అరవిందబాబు, శ్రీనివాసరెడ్డిపై దాడులు జరిగాయి. టిడిపి అభ్యర్థిపై వైసిపి, వైసిపి అభ్యర్థిపై టిడిపి కార్యకర్తలు దాడులకు పాల్పడ్డారు. దాచేపల్లి మండలం తంగెడ గ్రామంలో ఓటు విషయంలో వైసిపి టిడిపి మధ్య ఘర్షణ జరిగింది. ఇరు వర్గాలు ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. నాటు బాంబులు పెట్రోల్, సీసాలతో దాడి చేసుకోగా అదే సమయంలో అక్కడే ఉన్న రెవెన్యూ అధికారి బైక్ గుర్తుతెలియని వ్యక్తులు తగులబెట్టారు. నరసరావుపేటలో టిడిపి, వైసిపి వర్గాల మధ్య ఘర్షణలు జరిగాయి. మల్లమ్మ సెంటర్‌లో టిడిపి నాయకులకు చెందిన వాహనాన్ని తగులబెట్టారు. ముప్పాళ్ల మండలం చాగంటివారిపాలెంలో టిడిపి, వైసిపి మధ్య ఘర్షణ జరిగింది. చిలకలూరిపేట మండలం కావూరు జరిగిన ఘర్షణలో ఇద్దరు టిడిపి కార్యకర్తలు గాయపడ్డారు. కారంపూడి మండలం ఒప్పిచర్ల వద్ద 251 పోలింగ్ కేంద్రంలో ఈవిఎంను ధ్వంసం చేశారు. నర్సరావుపేటమండలం దొండపాడువద్ద ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయులుపై దాడి జరిగింది. వైసిపికి చెందిన నాయకులు శ్రీకృష్ణదేవరాయుల మూడు కార్లను ధ్వంసం చేశారు. తుళ్లూరు మండలం పెదపరిమి గ్రామంలో వైసిపి, టిడిపి మధ్య ఘర్షణజరిగింది. ముప్పాళ్ల మండలం నార్నెపాడులో మంత్రి అంబటి రాంబాబు అల్లుడు కారుపై టిడిపి వారు దాడి చేశారు.



నకరికల్లు మండలం చీమలమర్రిలో ఘర్షణ పడి ఈవిఎం ధ్వంసం చేసిని టిడిపి, వైసిపి కార్యకర్తలు

పెదకాకాని మండలం తక్కెళ్లపాడులో గుంటూరు లోక్‌సభ వైసిపి అభ్యర్థి కిలారి రోశయ్య వాహనాన్ని టిడిపి వర్గీయులు అడ్డుకున్నారు. క్రోసూరు మండలం దొడ్లేరు గ్రామంలో టిడిపి, వైసిపి మధ్య ఘర్షణలు జరిగాయి. కొల్లిపర మండలం జముడు పాడు గ్రామంలో వైసిపి, జనసేన కార్యకర్తల మధ్య ఘర్షణ జరిగింది. నూజెండ్ల మండలం జంగాలపల్లిలో ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వారిని ఓటుకు రానివ్వకుండా టిడిపి వారు అడ్డుకున్నారని వైసిపి వారు ఫిర్యాదు చేశారు. ఈ విషయంలో టిడిపి, వైసిపికి మధ్య వాగ్వావాదం జరిగి కొద్ది సేపుపోలింగ్ నిలిచిపోయింది. అచ్చంపేట, కొత్తపల్లిలో ఇరు వర్గాల మధ్య ఘర్షణలు జరిగాయి. గుంటూరు కొత్తపేట పోలిసు స్టేషన్‌లో పొత్తూరి వారి తోట 2వ లైను ఘర్షణ పడుతున్న ఇరు వర్గాల వారిని పోలీసులు చెదరగొట్టారు. తాడేపల్లి మండలం ఉండవల్లి, నులకపేటలో పోలింగ్ ముగిసిన తరువాత టిడిపి, వైసిపి మధ్య ఘర్షణలు జరిగాయి.

గుంటూరులో దొంగ ఓట్ల కలకలం

(మొదటిపేజీ తరువాయి)

ఓట్లు వేస్తున్నట్టు రజని అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. 68 నెంబరు పోలింగ్ బూత్‌లో అధికారులు టిడిపికి సహకరిస్తున్నారని ఆమె రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేశారు. వృద్ధురాలి ఓటును ఒక యువతి చేత వేయించారని వైసిపి కార్యకర్తలు ఫిర్యాదు చేశారు. ఆ మేరకు రజని స్వయంగాపోలింగ్‌కేంద్రం వద్దకు వచ్చి అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు.కొరిటపాడులో టిడిపి వారు దొంగ ఓట్లు వేస్తున్నారని వైసిపి వారు అధికారులను నిలదీశారు. మంత్రి విడదల రజని,ఎమ్మెల్సీ అప్పిరెడ్డి అధికారులతో వాగ్వావాదానికి దిగారు. టిడిపి, వైసిపి మధ్య ఘర్షణ ఏర్పడటంతో ఇరు వర్గాల వారినిపోలీసులు చెదరగొట్టారు. అలాగే ఎటి అగ్రహారంలోని ఎస్‌కెబిఎం పాఠశాలలో కార్పొరేటర్లు వెంకటరెడ్డి,రోషన్ హల్ చల్ చేస్తున్నారని టిడిపి వారు ఫిర్యాదు చేశారు. వెంటనే వారిని బయకు పిలిపించారు. గుజ్జనగుండ్ల పాలిటెక్నిక్ కళాశాలలో కూడా వైసిపి కార్పొరేటరు మార్కెట్ బాబు పోలింగ్ కేంద్రంలో ఓటర్లను ప్రభావితం చేస్తున్నారని టిడిపి అధికారులకు ఫిర్యాదు చేసింది. ఈవిషయంలో టిడిపి,వైసిపి మధ్య ఘర్షణ జరిగింది.పోలీసులువచ్చి లాఠీఛార్జి చేసి చెదరగొట్టారు.

నరసరావుపేట పట్టణంలో తీవ్ర ఉద్రిక్తత

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లాలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాలలో సోమవారం ఎన్నికల నియమావళి నిబంధనల ప్రకారం ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమైంది. ఉదయం నుండి పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరారు. పల్నాడు జిల్లాలో ఇప్పటివరకు 8.45 గంటల వరకు 75.2% పోలింగ్ జరిగింది. పోలింగ్ ప్రక్రియ ఇంకా కొనసాగుతుంది. రొంపిచర్ల మండలంలోని రెడ్డిపాలెం, బుచ్చి పాపన్నపాలెం, నల్లగార్లపాడు, మాచవరం, అన్నవరం, గ్రామాలలో స్వల్ప వివాదాలు చోటు చేసుకున్నాయి. స్పందించిన పోలీసులు తిరు వర్గాలను చెదరగొట్టి సజావుగా పోలింగ్ జరిగేలా చర్యలు చేపట్టారు. రెడ్డిపల్లి గ్రామంలో పోలింగ్ సర్వే పరిశీలించేందుకు వెళ్లిన జాతీయ జనసేన పార్టీ నరసరావుపేట పార్లమెంట్ మరియు అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ గోదా రమేష్ కుమార్ పై రెడ్డిపాలెం కి చెందిన వైసిపి నాయకులు కార్యకర్తలు దాడికి పాల్పడ్డారు.నరసరావుపేట మండలంలోని దొండపాడు గ్రామంలో పోలింగ్ సరళిని పరిశీలించేందుకు వెళ్లిన ఉమ్మడి కూటమి టిడిపి నర్సరావుపేట పార్లమెంట్ అభ్యర్థి లావు శ్రీకష్ణదేవరాయలు కాన్వాయ్ పై గ్రామానికి చెందిన వైసిపి నాయకులు పెద్ద బండరాలతో దాడి చేసి కాన్వాయ్ లను ధ్వంసం చేశారు. అదేవిధంగా పల్నాడు రోడ్డులోని మున్సిపల్ బాయ్స్ అండ్ గర్ల్స్ హై స్కూల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో జరుగుతున్న పోలింగ్ పరిశీలించేందుకు వెళ్లిన ఉమ్మడి కూటమి నర్సరావుపేట అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ చదలవాడపై వైసిపి నాయకులు దాడి చేసి కాన్వాయ్ అద్దాలు పగులగొట్టారు. విషయం తెలుసుకున్న టిడిపి శ్రేణులు వందమందికి పైగా వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఇంటిపై దాడికి పాల్పడ్డారు. దాడిలో గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి మావయ్య తలకు గాయమైంది. గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కాన్వాయ్ లను ధ్వంసం చేసి ఇంటిపై రాళ్లు వేసి అద్దాలు పగలగొట్టారు. ఈ క్రమంలో గుంటూరు రోడ్డులో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది విషయం తెలుసుకున్న వైసిపి టిడిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో ఆయా పార్టీల కార్యాలయాలు వద్దకు చేరుకొని రాళ్లు, కర్రలు, బీరు సీసాలతో ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్నారు. భారీగా మోహరించిన పోలీసులు ఇరువర్గాలను చెదరగొట్టి పటిష్ట బందోబస్తు నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ లావు శ్రీకష్ణ దేవరాయలు కాన్వాయ్ పై దాడిని తనపై జరిగిన దాడి వైసిపి అరాచక పాలనకు నిదర్శనమన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఓటమి భయంతోనే ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఓటర్లను భయపెట్టి పోలింగ్ సరైన సక్రమంగా జరగకుండా అడ్డుకోవాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ప్రశాంత వాతావరణంలో జరుగుతున్న పోలింగ్ ను డాక్టర్ గోపిరెడ్డి సూచనలు మేరకే వైసిపి నాయకులు ఎక్కడికక్కడ అడ్డుకోవాలని కుట్రలు పన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

కేసులు పెట్టినా ఎదుర్కోడానికి సిద్ధం

వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి

ఎన్నికల సందర్భంగా 5 కాన్వాయ్ లకు అనుమతి తీసుకొని పర్యటిస్తున్నానని దీనిపై 2 కాన్వాయ్ లకు అనుమతి తీసుకొని 3 కాన్వాయ్ లలో తిరుగుతున్న లావు శ్రీకష్ణ దేవరాయలు ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేయడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి ఆరోపించారు. డాక్టర్ చదలవాడ ఏకంగా 6 కాన్వాయ్ లలో బౌన్సర్ లను ఎక్కించుకొని పోలింగ్ కేంద్రాల చుట్టూ తిరుగుతున్నారని తక్షణమే డాక్టర్ చదలవాడను గహ నిర్బంధం చేయలని లేని పక్షంలో తన అనుచరులతో బయటకు వస్తానని హెచ్చరించారు. ఎన్నికల కమీషన్ జిల్లా కలెక్టర్, పోలీసు యంత్రంగం మొత్తం పూర్తిగా కూటమికి అండగా నిలిచాయని అయినా వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రావడం తథ్యమని చెప్పారు.

10 గంటలైనా కొనసాగుతున్న పోలింగ్

ప్రజాశక్తి - వినుకొండ

రాత్రి 10 దాటినా నియోజకవర్గంలోని అనేక బూతుల్లో పోలింగ్ కొనసాగుతూనే ఉందని రిటర్నింగ్ అధికారి సుబ్బారావు తెలిపారు. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 6 గంటలకు ముగియనుంది. కానీ ఆరు గంటలు దాటినప్పటికీ పోలింగ్ బూతులు వద్ద ఓటర్లు బాలుతీరు ఉన్నారు. ప్రతి ఓటరుకు ఓటు హక్కును కల్పించాల్సి ఉందని, 6 గంటల వరకు పోలింగ్ బూత్ల వద్ద క్యూలో ఉన్న ఓటర్ల వరకు ఉంచి పోలింగ్ నిర్వహిస్తున్నట్లు ఆర్వో తెలిపారు. ఉదయం 7 గంటల నుండి 11 గంటల వరకు 24.83 శాతం పోలింగ్ కాక, మధ్యాహ్నం ఒంటిగంట వరకు 43.23 శాతం ఓట్లు పోలినట్లు తెలిపారు. సాయంత్రం మూడు గంటల వరకు 57.62 శాతం ఓట్లు పోలుకాగా, సాయంత్రం 5 గంటల వరకు 72.58 శాతం ఓట్లు పోలైనట్లు ఆర్వో పేర్కొన్నారు. నియోజవర్గంలోని సుమారు 68 పోలింగ్ కేంద్రాల్లో ఓట్లు పోలింగ్ జరుగుతుందని తెలిపారు. ఈదుర్గంలో 85 శాతానికి పైగానే ఓట్లు పోలయ్యే అవకాశం ఉందని అంటున్నారు.

ప్రజాశక్తి - పెదనందిపాడు రూరల్

మండలంలోని నాగులపాడులో ఈవీఎంలు సరిగా పనిచేయక రాత్రి 8 గంటల ప్రాంతంలో కూడా ఓటర్లు తమ ఓట్లు వినియోగించుకుంటూ పలు ఇబ్బందులకు గురయ్యారు.

గుంటూరు పశ్చిమలో ప్రశాంతం

- కొన్ని పోలింగ్ కేంద్రాల వద్ద స్వల్ప ఉద్రిక్తత

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు పశ్చిమ నియోజక`వర్గంలో ఒకటి రెండు స్వల్ప ఘటనలు మినహా ప్రశాంతంగా జరిగింది. సాయంత్రం పోలింగ్ సమయం 6 గంటలకు నియోజకవర్గంలో 64.35 శాతం ఓట్లు పోల్ అయ్యాయి.ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం కాగా 6 గంటల నుండే పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరారు. ఎండవేడిమి ఉంటుందని ఓటర్లు ముఖ్యంగా మహిళలు, వృద్ధులు పొద్దున్నే పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. దీంతో మధ్యాహ్నం వరకూ పోలింగ్ కేంద్రాలు బారులు తీరిన ఓటర్లతో కిటకిటలాడాయి. స్థానిక కొరిటపాడు వద్ద సాయిఆదిత్య స్కూల్, శ్రీరాయపాటి వీరయ్య ప్రైమరీ స్కూల్ పోలింగ్ కేంద్రాల వద్ద దొంగ ఓట్లు వేస్తున్నారని జరుగుతుందని వైసిపి, టిడిపిలు పరస్పరం ఆరోపణలు చేసుకుంటూ ఆయా పార్టీల కార్యకర్తలు పెద్ద ఎత్తున మోహరించటంతో సుమారు రెండు గంటలపాటు ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుంది. దీంతో పోలిసులు లాఠీఛార్జి చేసి గుంపును చెల్లాచెదురు చేశారు. ఆ తర్వాత పశ్చిమ నియోజకవర్గ వైసిపి అభ్యర్థి విడదల రజిని, ఎమ్మెల్సీ అప్పిరెడ్డి, చంద్రగిరి ఏసురత్నం అక్కడికి చేరుకొని ఆర్‌ఒకు ఫిర్యాదు చేశారు. ఇదే విషయంపై అక్కడికి వచ్చిన ఎస్పీకి కూడా విడదల రజిని ఫిర్యాదు చేశారు. తర్వాత టిడిపి గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్, ఆ తర్వాత ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్, ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం అక్కడికి చేరుకొని వారి వారి కార్యకర్తలతో, అధికారులతో మాట్లాడారు. ఈ సమయంలో ఇరు పార్టీలకు చెందిన కార్యకర్తలు అక్కడికి చేరుకోటంతో పోలీసులు వారిని వర్గాలను బలవంతగా అక్కడి నుండి పంపించారు. దాదాపుగా అన్ని పోలింగ్ కేంద్రాల్లో నిర్దేశించిన సమయం సాయంత్రం 6 గంటలకే పోలింగ్ ముగిసింది. కొన్ని కేంద్రాల్లో 6 గంటలలోపు కేంద్రంలోకి ప్రవేశించిన వారికి ఓటు వేయటానికి అనుమతిచ్చారు.

పోలింగ్ జరిగిన తీరు..

నియోజకవర్గంలో 2,78,158 మంది ఓటర్లు ఉన్నారు. సాయంత్రం 6 గంటల వరకూ అధికారులు తెలిపిన వివరాలు ప్రకారం నియోజకవర్గంలో 64.35 శాతం ఓట్లు పోల్ అయ్యాయి. ఉదయం 9 గంటలకు 4.93 శాతం, 11 గంటలకు 19.1శాతం, మధ్యాహ్నం 1 గంటకు 36.98శాతం, మధ్యాహ్నం 3 గంటలకు 45.19శాతం, సాయంత్రం 5 గంటలకు 64.35 శాతం ఓట్లు పోల్ అయ్యాయి. 6 గంటల తర్వాత పోలైన ఓట్ల వివరాలు తెలియాల్సి ఉంది. కొన్ని పోలింగ్ కేంద్రాల్లో 6 తర్వాత కూడా పోలింగ్ కొనసాగింది. దీంతో గత ఎన్నికల కంటే పోలింగ్ శాతం స్వల్పంగా పెరిగే అవకాశం కనిపిస్తుంది.కాగా గత ఎన్నికల్లో 65.84 శాతం ఓట్లు పోల్ అయ్యాయి.

పోటెత్తిన ఓటర్ చైతన్యం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

ఒక వైపు వేసవి తీవ్రత.. మరోవైపు ప్రధాన పార్టీల మధ్య నెలకొన్న పోటాపోటీ వాతావరణం ఓటర్లను తీవ్రంగా ప్రభా వితం చేసింది. ప్రతి సారి పోలింగ్ ప్రారంభమైన రెండు గంటల వరకూ మందకొడిగానే సాగేది. అందుకు భిన్నంగా ఈ దఫా పోలింగ్ ప్రారంభ సమయానికే ఓటర్లు క్యూ కట్టారు. ఏడు గంటలకు పోలింగ్ ప్రారంభమౌతున్న నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో ఆరు గంటల నుంచే ఓటర్లలో సందడి మొదలైంది. పోలంగ్ స్టేషన్ల దారిపట్టారు. ముఖ్యంగా ఎండ తీవ్రత తట్టుకోలేని వృద్ధులు పోలింగ్ ప్రారంభమైన గంటలోనే కుటుంబ సభ్యుల సహకారంతో వచ్చి ఓటేశారు. వికాలాంగులు, వృద్ధుల కోసం పోలింగ్ బూత్‌ల వద్ద వీల్ చైర్లు ఉంచటంతో అవి వారికి ఉపకరించాయి. కొన్ని చోట్ల మాక్ పోలింగ్ ఆలస్యం కావటం, కొన్ని చోట్ల ఈవిఎంలు మొరాయించటంతో కొద్దిపాటి ఆలస్యం జరిగినా పోలింగ్ ప్రశాంతంగా సాగింది. రూరల్ గ్రామం కొలకలూరు 13వ పోలింగ్ స్టేషన్‌లో ఏడున్నరకు పోలింగ్ ప్రారంభమైంది. కొత్తపేట మున్సిపల్ బాలికోన్నత పాఠశాల్లో ఓ బూత్‌లో ఈవిఎం మొరాయింటంతో గంటకు పైగా పోలింగ్ ఆలస్యమైంది. పోలింగ్ ప్రక్రియను రిటర్నింగ్ అధికారి ప్రఖర్ జైన్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు బి.శేషన్న, శ్రీనివాసరెడ్డి పరిశీలించారు.

కొలకలూరులో క్యూ కట్టిన ఓటర్లు

తొలి రెండు గంటల్లోనే ఓటేసిన అభ్యర్థులు

ప్రజాశక్తి-తెనాలి

సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు పోలింగ్ ప్రారంభమైన తొలి రెండు గంటల్లోపే తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్ బలపరచిన సిపిఐ(ఎంల్) అభ్యర్థి శావల గోపాల్ ఓటు హక్కును విని యోగించుకున్నారు. ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ఐతానగర్ ఎన్ఎస్ఎస్ఎం హైస్కూల్ 115వ పోలింగ్ కేంద్రంలో ఓటు వేశారు. టిడిపి, జనసేన, బిజెపి కూటమి గుంటూరు పార్లమెంట్ నియెజక వర్గ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తన స్వగ్రామం బుర్రిపాలెం 221వ బూత్‌లో ఓటు హక్కును వినియోగించు కున్నారు. కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి నాదెండ్ల మనోహర్ కొత్తపేట మున్సిపల్ బాలికోన్నత పాఠశాల్లో ఓటు వేశారు. బిఎస్పీ అభ్యర్థి కారుమంచి సునీల్‌సందీప్ ఐతానగర్ లింగరావు సెంటర్‌లోని మున్సిపల్ స్కూల్‌లో ఓటు హక్కును విని యోగించుకున్నారు.

ఏర్పాట్లు సరిలేవు .. మాజీ ఎమ్మెల్యే ఉమ

ఎన్నికల ఏర్పాట్లపై మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోగినేని ఉమ తీవ్రంగా స్పందిం చారు. తెనాలిలోని కొత్తపేట మున్సిపల్ బాలికోన్నత పాఠశాల్లో ఓటేసిన ఆమె మాట్లాడుతూ తాను ఓటేసిన పోలింగ్ బూత్‌లో ఈవిఎంలు పనిచేయక గంటా పది నిమిషాలు ఆలస్యంగా పోలింగ్ ప్రారంభమైందన్నారు. ఎండ తీవ్రత తట్టు కోలేక ఉదయాన్నే ఓటేసిందుకు బూత్‌కు చేరుకున్న వృద్ధులు అల్లాడిపోయారన్నారు. మహిళలు చంటిబిడ్డలతో నానా యాతన పడ్డారని, కనీసం తాగునీరు అందు బాటులో ఉంచలేదని ఆరోపించారు. పోలింగ్ ఏర్పాట్లలో అధికారులు బాధ్యతా రహితంగా వ్యవహరించారన్నారు. పోలింగ్ అలస్యంగా ప్రారంభమైన నేపథ్యంలో ముగింపు సమయాన్ని పెంచాలని, ఎన్నికల కమిషన్ ఇలాంటి ఘటనలపై స్పందిం చాలన్నారు.

ఓటర్లను ప్రసన్నం చేసుకున్న అభ్యర్థులు

ఎన్నికల్లో పోటీచేస్తున్న అభ్యర్థులు, ఆయా పార్టీల నాయకులు పోలింగ్ స్టేషన్ల వద్ద ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు నానా తిప్పలు పడ్డారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు అభ్యర్థులు పోలింగ్ సరళిని పరిశీలించటం మినహా బూత్‌ల వద్ద ప్రచారం నిషేధం. అయితే అందుకు భిన్నంగా స్థానిక ఐతానగర్ ఎన్ఎస్-ఎస్ఎం హైస్కూల్‌లో ఎమ్మెల్యే శివకుమార్ ఓటర్లతో మమేకమయ్యారు. సీనియర్ సిటిజన్లను, ఓటర్లను పలుకరిస్తూ, వారికి అభివాదం చేశారు. ఆయన వెంట ఉన్న నాయకులు తమకు ఓటేయాలంటూ బహిరంగంగానే అభ్యర్థించారు. అలాగే, కూటమి అభ్యర్థి నాదెండ్ల మనోహర్ కొత్తపేట మున్సిపల్ బాలికోన్నత పాఠశాల, చెంచుపేట కోగంటి శివయ్య హైస్కూల్‌లో పోలింగ్ సరళిని పరిశీలించారు. ఆయా బూత్‌ల వద్ద ఓటర్లతో సెల్ఫీలకు ఫోజులిచ్చారు. ఓటర్లకు అభివాదం చేస్తూ బూత్లలో కలియ తిరిగారు.

నిబంధనలకు తూట్లు

పోలింగ్ బూత్‌ల వద్ద పాటించాల్సిన నిబంధనలకు అధికారలు తూట్లు పొడి చారు. బూత్‌కు చుట్టుపక్కల వంద మీటర్ల వరకూ ఎలాంటి వాహనాలను, మొబైల్ ఫోన్లను అనుమతించకూడదు. బారికేడ్లు ఏర్పాటు చేసి, మొబైల్స్ బూత్‌లోకి తీసు కెళ్ళకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. అందుకు బిన్నంగా పోలింగ్ బూత్ వద్దకు వాహనాలు నేరుగా రావడం గమనార్హం. అలాగే,పోలింగ్ బూత్‌లలోకి సెల్‌ఫోన్లతో ప్రవేశించటాన్ని కూడా కొన్ని చోట్ల పోలీసులు అడ్డుకోలేకపోయారు. కొన్ని పోలింగ్ కేంద్రాల వద్ద బారికేడ్ల ఏర్పాటు , టెంట్ల ఏర్పాటు సరిలేదు. ఈ విషయమై ఓటర్లతో పాటు పోటీ చేస్తున్న అభ్యర్థులు కూడా అసహనం వ్యక్తం చేశారు.

ఇరువర్గాల బాహాబాహి

ప్రజాశక్తి - మేడికొండూరు

మండల కేంద్రమైన మేడికొండూరులో ,14 గ్రామాలలో ఎన్నికలు జరిగాయి. మేడి కొండూరులోని 46,47, 48 పోలింగ్ బూత్‌ల వద్ద టిడిపి కార్యకర్తలు,నాయకులు తమ పార్టీకే ఓటు వేయాలని అక్కడికి వచ్చిన ఓటర్లను కోరారు. వైసిపి నాయ కులు, కార్యకర్తలు ఈ విషయాన్ని గమని ంచడంతో ఇరువర్గాలు బాహాబాహీ ఘర్ష ణలకు దిగాయి. మండలంలోని కొర్రపాడు జిల్లా పరిషత్ హై స్కూల్ లోనే పోలింగ్ స్టేషన్ నెంబర్ 168 లో గ్రామానికి చెందిన ఎస్సి వైసిపి కార్యకర్తలు, వృద్ధులను ఓట్లు వేసేందుకు తీసుకు వస్తుండటాన్ని గమ నించిన టిడిపికి చెందిన ఎస్సి కార్యకర్తల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ముగ్గు రు వైసిపి కార్యకర్తలను టిడిపి కార్యకర్తలు దాడి చేసి గాయపరిచారు. గాయపడిన వారు గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. జంగంగుంట్ల పాలెం,పొట్లపాడులో పోలీస్ స్టేషన్ నెంబర్ 169 లో పోలింగ్ స్టేషన్ సిబ్బంది వైసిపికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని టిడిపి నాయకులు అధికారులతో వాగ్వా దానికి దిగారు. దీంతో, అధికారులు కొం చెం సమయం పోలింగ్‌ను ఆపి చేశారు. ఎన్నికల నియమావళి మేరకు అల్లర్లకు పాల్పడిన వారిపై కేసు నమోదు చేయ నున్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.

81 శాతం పోలింగ్ నమోదు

ప్రజాశక్తి-చేబ్రోలు

మండలంలో రికార్డ్ స్థాయిలో పోలింగ్ నమోదైంది. సాయంత్రం 6 గంటల సమయానికి 81 శాతం ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు.

సాయంత్రం 6 గంటలకు ఓటు వేయడానికి వచ్చి క్యూ లైన్ లో ఉన్నవారికి మాత్రమే ఓటు వేసే అవకాశం కల్పించారు. దీనితో అందరూ ఓటు వినియోగించుకోవ డం పూర్తి అయితే మరో రెండు నుండి మూడు శాతం పెరిగే అవకాశం ఉన్నట్టు తెలుస్తుంది. సోమవారం ప్రజలు వేసిన ఓట్లను ఈవీఎంలలో భద్రపరిచిన ఎన్నికల సిబ్బంది ఆచార్య నాగార్జున యూనివర్సిటీ స్ట్రాంగ్ రూమ్ కు తరలిస్తారు.

చేబ్రోలులో..

మాచర్లలో భారీ స్థాయిలో పోలింగ్

- **ఉత్సాహంగా పాల్గొన్న ఓటర్లు**
- **అధిక సంఖ్యలో యువత, మహిళలు**

ప్రజాశక్తి-మాచర్ల

మాచర్ల నియోజకవర్గంలో భారీ స్థాయిలో పోలింగ్ జరిగింది. అక్కడక్కడ ఘర్షణలు జరిగినా ఓటర్లు ఉత్సహంగా పోలింగ్ ప్రక్రియలో పాల్గొని తమ ఓటు హక్కుని వినియోగించుకున్నారు. పోలింగ్ ఉదయం 7 గంటల నుండి ప్రారంభమైనప్పటికి ఓటర్లు ఉదయం 6 గంటలకు పోలింగ్ బూత్‌ల వద్ద బారులు తీరారు. ముఖ్యంగా మహిళలు, యువత పోలింగ్ ప్రక్రియలో కనిపించారు. గ్రామాలు విడిచి బ్రతుకుదేరువు కోసం ఇతర రాష్ట్రాలలో ఉన్నవారు, చదువుల నిమిత్తం వేరే ప్రాంతాలలో ఉన్నవారు తమ గ్రామాలకు వచ్చి ఓట్లు వేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరిన ఓటర్లకు ఎటువంటి అసౌకర్యాలు కల్గకుండా టెంట్లు, మంచినీటి సౌకర్యాన్ని ఆర్ఓ, పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ ఏర్పాటు చేశారు. వృద్దులు, వికలాంగులు ఇబ్బంది పడకుండా ఓటు హక్కు వినియోగించు కునేలా సౌకర్యాలు ఏర్పాటు చేశారు.

సోమవారం సాయంత్రం 5 గంటల సమయానికి 63శాతం పొలింగ్ నమోదు అయినది. సాయంత్రం 6 గంటల సమయం దాటినా పలు పొలింగ్ బూత్‌లలో అధిక సంఖ్యలో ఓటర్లు క్యూలైన్లు వద్ద కనిపించారు. 6 గంటల లోపు క్యూలైన్‌లో ఉన్న ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునేలా ఏర్పాట్లు చేశారు. వైకాపా అభ్యర్థి పిన్నెల్లి రామక్రిష్ణారెడ్డి తన స్వంత గ్రామమైన కళ్ళకుంటలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. తెలుగుదేశం అభ్యర్థి జూలకంటి బ్రహ్మానందరెడ్డి తన స్వగ్రామమైన వెల్దుర్తి గ్రామంలో ఓటు హక్కు వినియోగించుకున్నారు.

ఓటు హక్కు వినియోగించుకున్న మాజీ ఎన్నికల కమిషనర్

ప్రజాశక్తి-దుగ్గిరాల

మాజీ ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్ సోమవారం తన స్వగ్రామం దుగ్గి రాలలో మొట్ట మొదటిసారిగా ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం 6:30 కే పోలింగ్ కేంద్రానికి చేరుకున్న ఆయన మొట్ట మొదటి ఓటు వేశారు. అనంతరం మీడియాతో మాట్లా డుతూ స్వగ్రా మంలో ఓటు వినియోగించుకోవడం చాలా సంతోషకరంగా ఉన్నదని మూడు సంవత్సరాల సుదీర్ఘ పోరాటం అనంతరం కోర్టు ద్వారా ఓటు పొందినట్లు ఆయన తెలిపారు. ప్రతి ఒక్క ఓటు విలువైనదని నిజాయితీతో ఓటు హక్కు వినియోగించుకోవాలని ప్రజాస్వామ్యం గెలవాలని కోరారు.

ప్రజాశక్తి -పొన్నూరు

పొన్నూరు నియోజకవర్గ బహు జన సమాజ్ పార్టీ అభ్యర్థి యాతాటి కిషోర్ పొన్నూరు పట్టణం లో నిడు బ్రోలు జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఓటు వేశారు.

దాడి ఘటనను ఖండించిన మనోహర్

ప్రజాశక్తి తెనాలి :ఓటురుపై శాసనసభ్యులు చేసిన దాడిని టిడిపి, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థి నాదెండ్ల మనోహర్ తీవ్రంగా ఖండించారు. పోలింగ్ సరళిని పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూముఖ్యమంత్రిని చూసి శాసనసభ్యులు, వారి సహచరులు దాడులతో ప్రజలను భయబ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. హుందాగా ప్రవర్తించాల్సిన ఎమ్మెల్యే సహనం కోల్పోయి ఓటర్ పై దాడి చేయటం బాధాకరమని, రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు ఈ ఘటనను ఖండించాలన్నారు. ఓటర్ పై దాడిని ఎలక్షన్ కమిషన్ సీరియస్ గా తీసుకుందన్నారు.

తెనాలిలో ఘటన అప్రజాస్వామ్యకం

మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్

ప్రజాశక్తి-తెనాలిరూరల్

70 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో ఒక పౌరుడు స్వతంత్రంగా ఎన్నికల్లో పాల్గొనే అవకాశం లేకపోవడం దుర్మార్గమని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఐతానగర్ ఎర్రబడి పోలింగ్ కేంద్రంలో జరిగిన ఘటనపై ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ప్రజాస్వామ్యం విలువలను సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంటుందని అన్నారు. ఎన్నికల సమయంలో సహ జంగా పొరపాట్లు జరుగుతూ ఉంటాయన్నారు. ఎమ్మెల్యే స్థాయిలో ఒక వ్యక్తిపై ఆల్కహాల్ తీసుకుని ఓటు వేయడానికి వచ్చేడని ఆరోపించడం ఆసమంజసం అన్నారు. ప్రజాస్వామ్య విలువలకు పూర్తిగా తూట్లుపడేలా పోలీసులు వ్యవహరించడం శోచనీయమన్నారు. సుధాకర్ మాట్లా డుతూ క్యూ లైన్ లో రమ్మనందుకు బాధ్యతగా ఉండాల్సిన వైఎస్సార్సీపీ తెనాలి నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి తనపై దురుసుగా ప్రవర్తించడం అన్యాయమన్నారు. తాను ఆల్క హాల్ తీసుకున్నట్లు ఆరోపించడం సమంజసం కాదన్నారు. ఘటన వీడియోలు పోలీసులు చూపించినంత వరకూ తాను తిరిగి కొట్టిన విషయం తనకు తెలియదన్నారు. తాను ఎటు వంటి మద్యపానం సేవించలేదని అవసరమైతే ఆల్కహాల్ టెస్టింగ్ పరీక్షకు సిద్ధమన్నారు. విధుల్లో ఉన్న పోలీసులు స్పందించి తనను రక్షించారన్నారు. సిసి కెమెరాల్లో రికారు లను పరిశీలించి ఘటనపై వివరాలు సేకరించాలన్నారు. తనకు, తన కుటుంబ సభ్యులకు రక్షణ కల్పించాలని పోలీ సులను కోరారు.

ఎమ్మెల్యే, అనుచరులు 8 మంది పై కేసు నమోదు

ప్రజాశక్తి-తెనాలి

ఓటరుపై దాడికి పాల్పడిన ఘటనలో ఎమ్మెల్యే అన్నాత్తుని శివకుమార్ మరో ఎనిమిది మంది పై పట్టణ టు టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. స్థానిక ఐతానగర్ ఎర్రబడి ఆవరణలో 115వ పోలింగ్ బూత్ లో ఓటేసేందుకు వచ్చిన గొట్టిముక్కల సుధాకర్ పై ఎమ్మెల్యే చేయి చేసుకోవడం, తిరిగి సుధాకర్ కూడా ఎమ్మెల్యే పై చేయి చేసుకున్న సంగతి తెలిసిందే. ఇదే ఘటనలో ఎమ్మెల్యే అనుచరులు కూడా సుధాకర్ పై తీవ్రంగా దాడి చేశారు. ఈ ఘటనపై సుధాకర్ ఫిర్యాదు మేరకు ఎమ్మెల్యేతో పాటు అతని అనుచరులు 8 మందిపై కేసు నమోదు చేసినట్లు సిఐ సుధాకర్ తెలిపారు.

ప్రజాశక్తి
www.prajasakti.com
గుంటూరు జిల్లా
పల్నాడు జిల్లా

మహాశయుల తీర్పుతెన్నులు

తాడేపల్లి మండలం వడ్డేశ్వరంలో ఉదయం 6 గంటలకే నిరీక్షిస్తున్న ఓటర్లు

చిలకలూరిపేట 27వ వార్డులో మోరాయించిన ఇవిఎంను సరిచేస్తున్న సిబ్బంది

పెదకాకాని మండలం అగతవరప్పాడులో బందోబస్తును పర్యవేక్షిస్తున్న ఎస్పీ తుషార్ డూడి

తాడేపల్లి మండలం గుండిమెడలో ఓటేయడానికి వచ్చి సొమ్మసిల్లిన మహిళ

పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ నుండి పోలింగ్ సరళిని పరిశీలిస్తున్న జిల్లా ఎన్నికలాధికారి, జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్

నాదెండ్ల మండలం సాతులూరులో కిక్కిరిసిన ఓటర్లు

నరసరావుపేటలో ఓటేసిన ట్రాన్స్ జెండర్లు

ప్రత్తిపాడు మండలం యనమదలలో సాయం కోరిన వృద్ధుల ఓట్లను పోలింగ్ అధికారి టిడిపికి వేస్తున్నారంటూ ఆందోళన చేస్తున్న వైసిపి శ్రేణులు

నరసరావుపేట మండలం అల్లూరివారిపాలెంలో ఓటర్ల భారీ క్యూ

అచ్చంపేట మండలం చిగురుపాడులో డ్రెయినేజీ పక్కనే ఓటరు క్యూ

సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల పోలింగ్‌కు గుంటూరు, పల్నాడు జిల్లాల్లో ఓటర్లు పోటెత్తారు. ఉదయం ఆరు గంటల నుండే పోలింగ్ కేంద్రాల వద్ద క్యూకట్టారు. ఓటేసిన వారిలో ప్రముఖులుండగా వృద్ధులు, వికలాంగులు సైతం ఇతర సాయంతో వచ్చి ఓటేశారు. యువత ఉత్సాహంగా ఓటింగ్‌లో పాల్గొన్నారు. ఈ క్రమంలో కొన్నిచోట్ల స్వల్ప అవాతరాలు ఏర్పడ్డాయి. క్యూలైన్లలో నిల్చోలేక కొందరు సొమ్మసిల్లారు. కొన్ని అవాంతరాలు మినహా ఎక్కువ చోట్ల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.

తెనాలి ఐతానగర్ ఎన్ఎస్ఎస్ఎం పాఠశాలలో సహాయకులతో వెళ్లి ఓటేసి వస్తున్న వృద్ధుడు, పాతగుంటూరులోని యాదవ హైస్కూల్ పోలింగ్ కేంద్రం వద్ద వికలాంగ ఓటరు

చిలకలూరిపేట 17వ వార్డులో ప్రధాన పార్టీల వారు డబ్బులివ్వలేదని గొడవపడుతున్న స్థానికులు

క్యూలో స్థల రామకృష్ణారెడ్డి, ఓటేసిన మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్, ఆళ్ల అయోధ్యరామిరెడ్డి

ఓటేసిన ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, ఉండవల్లి శ్రీదేవి, పాతగుంటూరు యాదవ హైస్కూలులో ఎండలో ఓటరు క్యూ

గుంటూరు జిల్లా తెనాలి ఐతానగర్ ఎన్ఎస్ఎస్ఎం హైస్కూలులో 6.30 గంటలప్పుడు పోలింగ్, పల్నాడు జిల్లా నాదెండ్ల మండలం చందవరంలో 8 గంటల తర్వాత ఓటర్లు

బెల్లంకొండ మండలం మాచాయపాలెంలో ఓటర్ల క్యూ, తెనాలి ఐతానగర్ ఎన్ఎస్-ఎస్ఎం పాఠశాల పోలింగ్ కేంద్రంలో వర్షం

నరసరావుపేటలో ఓటేస్తున్న మాజీ మంత్రి కాసు కృష్ణారెడ్డి, వినుకొండ నియోజకవర్గంలో ఓటేసిన అనంతరం మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు కుటుంబం

వినుకొండ నియోజకవర్గంలో ఓటేసిన అనంతరం సిరా చూపుతున్న యువతులు

పొన్నూరు 222 పోలింగ్ కేంద్రం వద్ద ఉదయం 7.30 గంలకు ఓటరు బారులు

పోలింగ్ కేంద్రం శ్రీకృష్ణదేవరాయలు, గుంటూరులోని ఆర్‌టిసి బస్టాండ్ వద్ద మండకొడిగా ఉన్న ఓటరు క్యూ

తెనాలిలో వృద్ధురాలిని పలకరిస్తున్న వైసిపి అభ్యర్థి శివకుమార్, దుగ్గిరాలలో ఓటేయడానికి అమెరికా నుండి వచ్చిన పఠాన్ నాజీ

నాదెండ్ల మండలం చందవరంలో ఓటర్ల క్యూ, మంగళగిరిలో ఓటర్ల క్యూ

వినుకొండలో సొమ్మసిల్లిన మహిళ.. ఓటేయడానికి ఇతరుల సహాయంతో వస్తున్న వృద్ధులు, వికలాంగులు

మాచర్లలో ఓటర్ల క్యూ

రొంపిచర్ల మండలం అన్నవరంలో 17వ సార్వత్రిక ఎన్నికల్లో ఓటేసిన మహాలక్ష్మమ్మ

చిలకలూరిపేటలో ఓటేసిన టిడిపి అభ్యర్థి పుల్లారావు భార్య, కుమార్తె, బంధువులు

గుంటూరులోని కొరిటపాడులోని ఆదిత్యస్కూల్ పోలింగ్ కేంద్రం వద్ద వివాదంపై పోలీసులతో మాట్లాడుతున్న వైసిపి ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి

దుగ్గిరాలలో ఓటేయడాని వెళ్లిన రాష్ట్ర ఎన్నికల సంఘం మాజీ ప్రధానాధికారి నిమ్మగడ్డ రమేష్, నరసరావుపేటలోని పెదచెరువు ప్రాంతంలోని వార్డు సచివాలయం వద్ద నిర్మానుష్యంగా పోలింగ్ కేంద్రం

పిడుగురాళ్లలో పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్ల బారులు

నియోజకవర్గ కేంద్రమైన ప్రత్తిపాడులోని జెడ్‌పి పాఠశాలలో ఓటర్ల క్యూ

చేబ్రోలు మండలం కొత్తరెడ్డిపాలెం కెసి ఎలిమెంటరీ పాఠశాలలో ఓటేసి వస్తున్న వృద్ధురాలు

తుళ్లూరులో ఓటేయడానికి వీల్‌చైర్‌లో వచ్చిన మహిళ

ఉద్రిక్త పరిస్థితుల మధ్య ముగిసిన గురజాల పోలింగ్

తంగెడలో బాంబుల వర్షం

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

గురజాల నియోజకవర్గంలో సోమవారం నిర్వహించిన సార్వత్రిక ఎన్నికలు ఉద్రిక్త పరిస్థితుల మధ్య ముగిసింది. నియోజకవర్గంలోని 53 బూత్‌లలో ఈవిఎంలు 20 నిమిషాలు నుండి 30 నిమిషాల పాటు మెరాయించడంతో ఎన్నికల ప్రక్రియ ఆలస్యమైంది. ఓటర్లు ఇబ్బందులు పడ్డారు.వాతావరణం చల్లగా ఉండటంతో పోలింగ్ కేంద్రాల వద్ద ఉదయం ఓటర్లు బారులు తీరారు. సాయంత్రం 5 గంటలకు 72శాతం పోలింగ్ జరిగింది. గురజాల నియోజక వర్గ ఉమ్మడి కూటమి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు పట్టణంలోని షాదీఖానాలోని 256వ బూత్‌లో, ఇండియా వేదిక అభ్యర్థి యలమందా రెడ్డి పిడుగురాళ్ళ మండలంలోని పందిటివారి పాలెంలోని 226 బూత్‌లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. గురజాల నియోజకవర్గంలోని ఎమ్మెల్యే అభ్యర్థులు నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.ఓటర్లకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను కోరారు.

పిడుగురాళ్ళ మండలంలోని తుమ్మలచెరువులో ఉమ్మడి కూటమి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావును వెనక్కి వెళ్ళి పోవాలంటూ గ్రామంలోని వైసిపి శ్రేణులు నిరసన చేశాయి. దీంతో పోలింగ్ కేంద్రం నుండి ఆయన వెళ్ళిపోయారు. వైసిపి అభ్యర్థి కాసు మహేష్ రెడ్డి కాన్వాయిపై దాచేపల్లి మండలం నడికుడిలో టిడిపి శ్రేణులు రాళ్ళ దాడి చేశాయి..పిడుగురాళ్ళ పట్టణ,మండలం,గురజాల,మాచవరం మండలాల్లో కొన్ని ఘటనలు మినహా పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగింది. మండలంలోని జానపాడులో టిడిపి,వైసిపి శ్రేణులు ఓటు విషయంలో వివాదం జరగడంతో ఒకరిపై ఒకరు రాళ్ళు రువ్వు కున్నారు.ఈ ఘటనలో టిడిపికి చెందిన ఇరువురుకి తల పగిలి గాయా లయ్యాయి. మాచవరం మండలంలోని వేమవరంలో పోలింగ్ కేంద్ర వద్ద ఇరువర్గాల మధ్య తోపు లాట జరగడంతో పోలీసులు రంగప్రవేశం చేయడంతో పరిస్థితి సద్దమణిగింది. దాచేపల్లి పట్టణం, మండలంలోని కేశానుపల్లి,నడికుడి,పెదఅగ్రహారం గ్రామాల్లో ఇరువర్గాల మధ్య ఘర్షణలు జరిగాయి. ఒకరిపై ఒకరు రాళ్ళు రువ్వు కున్నారు. దాచేపల్లి మండలం ఇరికేపల్లిలో నడికుడికి చెందిన వారితో టిడిపి శ్రేణులు ఓట్లు వేస్తున్నారని వైసిపి శ్రేణులు వారిపై కర్రలతో,రాళ్ళతో దాడి చేశారు. ఈ దాడితో వారు వెను తిరిగి వెళ్ళడంతో వారు తీసుకువచ్చిన ద్విచక్ర వాహనాలను ధ్వంసం చేశారు. తంగెడ లో ఓటు విషయంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ తలెత్తడంతో ఇరు వర్గాలు బాంబులతో,పెట్రోల్ సీసాలతో దాడులు చేసుకున్నాయి. ఈ దాడిలో రెవిన్యూ సిబ్బందికి చెందిన ద్విచక్ర వాహనం దగ్ధమైంది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలం వద్దకు వచ్చి ఇరువర్గాలను చెదరగొట్టారు.

పోలింగ్ ఆలస్యంతో ఓటర్లకు ఇబ్బంది

ప్రజాశక్తి-ఈపూరు

మండలంలోని 46 పోలింగ్ బూత్ లలో జరిగిన ఎన్నికల నిర్వహణలో అంగలూరు 81, గుండేపల్లి 79, బొమ్మ రాజు పల్లి 62, శ్రీనగర్ 82, పెద కొండాయపాలెం 78, పోలింగ్ బూత్ లలో వివి ప్యాట్‌లు, ఈవీఎంలు మొరా యించడంతో గంట ఆలస్యంగా ఎన్నికల ప్రక్రియ ప్రారం భించారు. ఉదయం నుంచి ఓటు వేసేందుకు ఓటర్లు క్యూలో నిలబడినప్పటికీ పోలింగ్ సిబ్బంది పనితీరుతో పోలింగ్ ప్రక్రియ ఆలస్యంగా జరగటం పట్ల ఓటర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. కొన్ని బూత్‌లలో సాయం త్రం ఆరు గంటల తర్వాత కూడా ఓటింగ్ ప్రక్రియ కొనసాగింది. చిన్న చిన్న గొడవలు మినహా ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది.

ముగిసిన పోలింగ్

- పలుచోట్ల ఆలస్యంగా ప్రారంభం
- మొరాయించిన ఈవీఎంలు
- పోలింగ్ సమయం ముగిసేటప్పటికీ క్యూలో ఓటర్లు
- కొన్నిచోట్ల టిడిపి, వైసిపి గ్రూపుల ఘర్షణ

ప్రజాశక్తి-వినుకొండ

వినుకొండ నియోజక వర్గంలో చెదురుమదురు సంఘటనలు మినహా ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగానే జరి గింది. నియోజవర్గంలోని బొల్లాపల్లి, నూజెండ్ల, శావల్యాపురం, ఈపూరు మండ లాలతో పాటు , వినుకొండ రూరల్, విను కొండ టౌన్ మొత్తం 299 పోలింగ్

పురుషోత్తమపట్నంలో ఉద్రిక్త పరిస్థితి

సత్తెనపల్లిలో ఓటు హక్కు వినియోగించుకున్న గుంటూరు విజయ్‌కుమార్

కేంద్రాల్లో సోమవారం ఉదయం 7 గంట లకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. పోలింగ్ ప్రక్రియ సాయంత్రం 6 గంటలకు ముగి యాల్సి ఉండగా, సమ యం దాటినప్పటికీ బూత్‌ల వద్ద వందల సంఖ్యలో ఓటర్లు ఉన్నారు. అప్పటికే క్యూలో ఉన్న వారు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పట్టణంలోని జూనియర్ కాలేజీ ఆవరణలోని 219, 198 కేంద్రాలతో పాటు, నూజెండ్ల మం డలం మూర్తే జయపురం బూత్ 245, బొల్లాపల్లి మండలం పమిడిపాడు, ఈపూరు మండలం గుండేపల్లి, అం గలూరులోని బూత్ 14 తో పాటు కొన్ని చోట్ల ఈవీ ఎంలు మొరాయించడంతో గంట ఆలస్యంగా పోలింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. వినుకొండలోని ఫస్ట్ వార్డ్ స్కూల్ పోలింగ్ బూత్ వద్ద క్యూలో ఉన్న మహిళ సొమ్మసిల్లి పడి పోయింది.

జంగాలపల్లిలో ఇరు వర్గాల ఘర్షణ

నూజెండ్ల మండలం జంగాలపల్లె లో పోలింగ్ బూత్ వద్ద వృద్ధులను ఓట్లు వేసే విషయమై వైసిపి,టిడిపి వర్గాల మధ్య వాగ్వాదం జరిగి ఘర్షణకు దారి తీసింది. ఈ సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మ నాయుడు అక్కడికి చేరుకోగానే, అదే సమయానికి టిడిపి నేత మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు కూడా అక్కడికి చేరుకున్నారు.బ ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలకు పోలీసులు నచ్చ జెప్పి అక్కడి నుంచి వారిని పంపించివేశారు.

జడ్పిటిసి భర్త పై దాడి

నూజెండ్ల మండలం జెడ్డవారి పాలెంలో పోలింగ్ బూత్ వద్ద సోమ వారం మధ్యాహ్నం టిడిపి, వైసిపి వర్గీల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. కర్రలతో దాడి చేసుకుంటూ పరస్పరం రాళ్లు రువ్వు కున్నారు. అక్కడే ఉన్న నూజెండ్ల మండల జడ్పిటిసి భర్త జెడ్డా రామయ్య కాలుకు తీవ్ర గాయమైంది. టిడిపి వర్గీ యుడు లింగయ్య తలకు గాయమైంది. ఈ సమా చారం తెలుసుకున్న అయిన వోలు ఎస్సై, ప్రత్యేక బలగాలతో అక్కడ చేరుకొని పరి స్థితిని అదుపు చేశారు.

జీవి ఆంజనేయులు కారు అడ్డగించేయత్నం

వినుకొండ మండలం విఠంరాజు పల్లి పోలింగ్ బూత్ వద్దకు వెళ్లిన కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి జీవి ఆంజ నేయులు కారును వైసిపి వర్గీయులు అడు కునేందుకు యత్నించారు. ఒక విక లాంగుడు ఓటు హక్కు వినియోగించు కునేందుకు రాగా టిడిపి వర్గీయులు ఆ వికలాంగుడిని బూత్ వద్దకు తీసుకు వెళు ుండగా వైసిపి వర్గీయులు అడ్డుకొని దాడికి దిగారు. అక్కడే ఉన్న కూటమి అభ్యర్థి జీవి ఆంజనేయులు పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో వైసిపి వర్గీయులు ఆంజనేయులు కారును అడ్డుకునే ందుకు యత్నించడంతో పాటు ఫ్లయింగ్ స్క్వాడ్ కెమెరాని కూడా ధ్వంసం చేశారు. దీంతో ఆ బూత్ వద్ద కొద్దిసేపు ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. శావల్యాపురం మండలం కారు మంచిలో, వినుకొండ మండలం శివా పురం పోలింగ్ బూత్ వద్ద కూడా ఇరు వర్గాల మధ్య వాగ్వివాదం చోటు చేసు కుంది. పట్టణంలోని ఏబీఎమ్ కాం పౌండ్, ఫస్ట్ వార్డ్ స్కూల్ పోలింగ్ బూత్‌ల వద్ద ఇరువర్గీయులకు వాగ్విఎ ాదం జరగగా పోలీసుల రంగ ప్రవేశంతో సద్దు మణిగాయు. చెదురుమదురు సం ఘటనలు మినహా నియోజకవర్గంలో పోలింగ్ ప్రశాంతంగా జరి గింది.

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ఓట్లు వేసేందుకు పురుషుల కన్న మహిళలే ప్రస్తుతానికి ఎక్కువ శాతం ఓటును ఉపయోగించుకున్నారు. వృద్ధులు, మహిళల ఓటర్లు తమ, ఓటు ను ఉత్సాహంగా అన్ని చోట్ల వియోగించు కున్నారు. చిలకలూరిపేటలో ఎన్నికలు సాయంత్రం 7.30 గంటల వరకు కొన సాగాయి. చెదురు మదురు ఘటనలు తప్ప నియోజకవర్గ స్థాయిలో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. అయితే కొన్ని కేం ద్రాల వద్ద మెడికల్ సౌకర్యాలు, తాగునీటి సౌకర్యం లేదు. మహిళలకు ప్రత్యేక లైన్ లేక పోవటంతో చాలా ఇబ్బంది పడ్డారు. 7 గంటలకు ప్రారం భం కావాల్సిన పోలింగ్ అరగంట ఆల మైంది. 198లో కూడా ఈవిఎంలు మొరాయించాయి. 17వ వార్డులో అధికార పార్టీ వారు డబ్బులివ్వ లేదని పేదలు పెద్ద ఎత్తున రోడ్లపై కి వచ్చి నిరసన తెలిపారు. పట్టణ పోలీ సులు వారిని అక్కడ నుంచి పంఎ వేశారు. కావూరులో కొద్దీపాటి గొడ వలు జరిగాయి. రూరల్ పోలీసులు స్పందించ డంతో సాధారణ పరిస్థితి నెలకొంది.

65 శాతం పోలింగ్

ప్రజాశక్తి-అచ్చంపేట

మండలంలో ఒకటి రెండు చోట్ల మినహా పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. ఉదయం 6 గంటలకే ఓటర్లు పోలింగ్ కేంద్రం వద్ద బారులు తీరారు. సాయం త్రం వరకు జరిగిన పోలింగ్‌లో 65 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధి కారులు వెల్లడించారు. చిగురుపాడు, ఓర్వ కల్లులలో ఈవీఎంలు మొరాయించటంతో పోలింగ్ కొంత ఆలస్యమైంది. రాత్రి 8 గం టల వరకు పోలింగ్ కొనసాగింది. అచ్చం పేట, కొత్తపల్లి, మాదిపాడు, అం బడ పూడిలలో వైసిపి, టిడిపి వర్గాలు ఘర్షణ పడగా కొందరికి తీవ్ర గాయా లయ్యాయి

ప్రజాశక్తి -గురజాల

మండలంలో కొన్ని చెదురుమదురు సంఘటనలు మినహా అన్ని గ్రామాల్లో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. మాడు గులలో 82 శాతం, చల్లగుడిపాడు లో 72 శాతం, గురజాలలో 85 శాతం, పులి పాడు,గంగవరాలలో 90 శాతానికి పైగా ఓటింగ్ జరిగింది.

గురజాలలో..

ప్రజాశక్తి- క్రోసూరు

పెద్ద సంఖ్యలో ఓటర్లు పోలింగ్ కేం ద్రాలకు తరలి వచ్చారు. దూర ప్రాం తాల నుంచి ఓటర్లు భారీగా వచ్చి తమ ఓట్లు వినియోగించు కున్నారు. మండ లంలో దొడ్లేరు, ఎర్ర బాలెంలలో చెదురు మదురు సంఘ టనలు జరిగాయి. సిఐ మంగా రావు, ఎస్సై షఫీ పోలీస్ సిబ్బంది కలుగ జేసుకోవడంతో గొడవ సద్దుమణి గింది. క్రోసూరు మండలంలో సాయం త్రం 6.30 గంటలకు 73 శాతం పోలింగ్ జరిగినట్లు అధికారులు తెలిపారు.

ప్రజాశక్తి-బెల్లంకొండ

మండలంలోని పలు గ్రామాల్లో ప్రశాంతంగా పోలింగ్ ముగిసింది. చం ద్రాజుపాలెం, ఎమ్మాజీ గూడెంగ్రామాలలో స్వల్ప ఘర్షణ చోటు చేసుకుంది. చం ద్రాజుపాలెం, గంగిరెడ్డిపాలెం, నాగిరెడ్డి పాలెంలలో రాత్రి 8:30 గంటలకు కూడా ఓటర్లు బారులు తీరి ఉన్నారు.

76 శాతం పోలింగ్

ప్రజాశక్తి-సత్తెనపల్లి

పట్టణంలో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. 76 శాతం పోలింగ్ జరిగింది. పోలింగ్ బూత్ లో వద్ద మంచి నీటి సౌక ర్యం లేకపోవడంతో ఓటర్లు దాహం వేసి తీవ్ర ఇబ్బంది పడ్డారు. దీంతో ఆర్వోకు ఫిర్యాదు చేయడంతో వెంటనే తాగునీటిని ఏర్పాటు చేశారు. 51వ పోలింగ్ బూత్ లో సిపిఎం జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్ తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. 59వ బూత్ లో పోలింగ్ మందకొడిగా సాగడంతో రాత్రి 8 గంటల వరకు పోలింగ్ జరిగింది. 23వ వార్డు 71వ పోలింగ్ బూత్ వద్ద జనసేన కార్యకర్త వల్లెపు శ్రీనుపై వైసిపి శ్రేణులు దాడి చేయడంతో తలకు తీవ్ర గాయమైంది.

మండలంలో పోలింగ్ ప్రశాంతం

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

కొన్నిచోట్ల ఈవీఎంలు మొరా యించడంతో పోలింగ్ ఆలస్యంగా ప్రారంభమైంది. సత్తెనపల్లి లోని శాలి వాహననగర్ 55వ పోలింగ్ బూత్ లో ఈవీఎం మొరాయించడంతో సుమారు గంటన్నర పాటు పోలింగ్‌ను ఎన్నికల అధికారులు నిలిపివేశారు. ఒకే ప్రాంగ ణంలో మూడు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ప్రధాన గేటు ఒకటే ఉండటంతో ఓటర్లు అవస్థ పడ్డారు. క్యూలైన్లలో నిలబడలేక కొంత మంది ఓటర్లు ఓటు వేయకుండా వెను దిరిగారు. పోలింగ్ ఆలస్యం కావడంపై ఓటర్లు పోలింగ్ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 40 పోలింగ్ బూత్ లో పోలింగ్ ఆఫీసర్ రామ్ నాయక్,ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లకు చెబుతున్నారని ఉమ్మడి అభ్యర్థి కన్నా లక్ష్మీ నారాయణ దృష్టికి మహిళా ఓటర్లు తీసుకొచ్చారు. పోలింగ్ ఆఫీసర్ పై ఎన్నికల రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేశారు. పాకాల పాడులో టిడిపి, వైసిపి వర్గీయుల తోపు లాట జరిగింది.

ప్రజాశక్తి-పెదకూరపాడు

మండలంలో స్వల్ప సంఘటనలు మినహా ఎన్నికలు ప్రశాంతంగా జరి గాయి. 49 పోలింగ్ కేం ద్రాలలో ఎన్ని కలు జరిగాయి. సాయంత్రం 6 గం టలకు 74 శాతం పోలింగ్ నమోదైంది. బలుసుపాడు, తాళ్లూరు, పెదకూరపాడు, కన్నెగండ్లలో తోపులాటలు జరిగాయి. ఈవీఎంలు నిదా నంగా పనిచేస్తున్నా యని ఓటర్లు చెప్పారు. వసతుల లేమి స్పష్టంగా కనిపించింది. ఒకే ప్రాంతంలో ఉన్న మూడు పోలింగ్ కేంద్రాలకు ఒక కానిస్టేబుల్ ని ఏర్పాటు చేశారు. పోలింగ్ సమయం ముగిసే టప్ప టికే బలుసు పాడు, గారపాడు పెదకూర పాడు, అబ్బ రాజుపాలెంలలో ఓటర్లు బారులు తీరారు.

ప్రజాశక్తి 7
గుంటూరు జిల్లా
మంగళవారం 14 మే 2024

నత్తనడకన సాగిన పోలింగ్

వెనుతిరుగుతున్న ఓటర్లు

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి నగరంలో సోమవారం ఉదయం నుండే పోలింగ్ బూత్ ల వద్ద ఓటర్లు బారులు తీరారు. పలు కేంద్రాల్లో ఓట్ల ప్రక్రియ కొనసాగుతుండగా పలు కేంద్రాల్లో ఓట్ల ప్రక్రియ నత్తనడకన సాగింది. ఇదే క్రమంలో 149 బూత్ బీఆర్ నగర్ పోలింగ్ కేంద్రంలో ఉదయం నుండి క్యూలైన్లలో వేచిఉన్న ఓటర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రెండు గంటలపాటు క్యూలైన్లలో వేచిఉన్నప్పటికీ ముందుకు కదలక పోవడంతో పలువురు ఓటర్లు అసహనం వ్యక్తం చేస్తూ పోలింగ్ కేంద్రాలనుండి వెనుతిరుగుతున్నారు.

ఆర్వో కార్యాలయం వద్ద ఆందోళన

ప్రజాశక్తి - మంగళగిరి

పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కల్పించాలని పోలీసుల డిమాండ్ చేస్తూ మంగళగిరి ఏపీఎస్పీ ఆరో బెటాలియన్ పోలీసులు మంగళగిరి రిటర్నింగ్ అధికారి కార్యాలయం వద్ద ఆందోళన చేశారు.ఎన్నికల విధులకు వెళ్లి సోమ వారం మహారాష్ట్ర నుంచి వచ్చిన పోలీసులు ఓటు కల్పించాలని డిమాండ్ చేశారు. మహారాష్ట్రలో విధులకు వెళ్ళొచ్చాక పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పిస్తామని గతంలో చెప్పిన అధికారులు మాట తప్పారని విమర్శించారు. ఈ మేరకు మంగళగిరి తాసిల్దార్ తో వాగ్వాదానికి దిగారు. తమకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. తర్వాత ఉన్నతాధికారులు కల్పించుకోవడంతో సమస్య సద్దుమణిగింది. ఈ ఆందోళనలో 25 మంది పోలీసులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ

ప్రజాశక్తి - మంగళగిరి

గుంటూరు జిల్లా ఎస్పీ తుషార్ దూది సోమవారం మంగళగిరి పట్టణంలో టిప్పర్ల బజార్లో గల పోలింగ్ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. నిడమర్ రోడ్ లో దిగి బ్యాంక్ ఆన్లైన్ నుండి నడుచుకుంటూ వెళ్లి పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి వెంటనే వెళ్లిపోయారు. దీంతో అక్కడున్న వివిధ రాజకీయ పార్టీలు చెందిన నాయకులు హడావుడిగా హడావుడిగా వెళ్ళిపోయారు.

ఓటు హక్కు వినియోగించుకున్న 101 సంవత్సరాల మహిళ

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి సీ కే గర్ల్స్ హైస్కూల్లోని 156వ పోలింగ్ బూత్ లో సోమవారం 11వ వార్డుకు చెందిన చింత క్రింది లక్ష్మీనరసమ్మ అనే 101 సంవత్సరాల వద్ధురాలు ఓటు హక్కు వినియోగిం చుకుంది.

కమాండ్ కంట్రోల్ సెంటర్ పరిశీలన

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల సరళిని వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షించేందుకు కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను సోమవారం ఎన్నికల ప్రత్యేక సాధారణ పరిశీలకులు రామ్ మోహన్ మిశ్రా, కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి యం.వేణుగోపాల్‌రెడ్డి, ఎస్పీ తుసార్‌దూడి, అసిస్టెంట్ కలెక్టర్ పవార్ స్వప్నిల్ జగన్నాథ్‌తో కలిసి పరిశీంచారు.

ఉదయాన్నే బారులు తీరిన మహిళా ఓటర్లు

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

ప్రత్తిపాడు నియోజకవర్గ కేంద్రంలో చెదురు ముదురు ఘటనలు ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగింది. చాలా చోట్ల ఈవీఎంలు సర్వర్ రాక కొన్నిచోట్ల ఏజెంట్లకు మాకు పోలింగ్ నిర్వహించాక ఈవీఎంలు ట్రబుల్ రావడంతో సెక్షన్ ఆఫీసర్ వచ్చి వరకు ఎలక్షన్ జరగకపోవటంతో ఓటర్లు కొంతమేర నిరాశకు గురయ్యారు మరి కొంతమంది ఎక్కువసేపు ఉండలేక వెనతిరిగే వెళ్ళిపోయారు ప్రతిపాడు నియోజకవర్గ కేంద్రంలోని ఎనిమదాల గ్రామంలో వృద్దురాలి ఓటును ఆమె ఒటర్ చెప్పిన గుర్తుకి కాకుండా వేరే గుర్తుకి వేయడంతో గమనించిన వృద్ధురాలి కుటుంబ సభ్యులకి తెలపడంతో వారు వెళ్లి పీవో కె సుజాత గట్టిగా అడగడంతో ఆమె అంగీకరించటంతో పోలింగ్ కేంద్రం బయట కూర్చుని పిఓని మార్చాలని ధర్నా చేశారు. వెంటనే స్థానిక ఎస్సై సోమేశ్వరరావు అక్కడికి చేరుకొని పీవో సుజాతను ఎక్కడి నుంచి రిటర్నింగ్ కార్యాలయానికి తీసుకువెళ్లారు. ఆ గ్రామానికి చెందిన ఏజెంట్ పిఓ సుజాత పై రాతపూర్వకంగా కంప్లైంట్ ఇచ్చారు. .

తాడికొండ : నిడుముక్కల గ్రామంలో సోమవారం రాత్రి తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. పోలింగ్ పూర్తి అయిన తరువాత టిడిపి, వైసిపి పార్టీల మధ్య వాగ్వాదం చోటు చేసుకోవడంతో ఒకరిపై ఒకరు రాళ్ల దాడిచేసుకున్నారు. పోలీసులు ఇరువర్గాల వారికి సర్ధిచెప్పారు.

ఉదయం ఆరు గంటలకే ఓటర్ల బారులు

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లిలో ఉదయం ఆరు గంటలకే ఓటర్లు బారులు తీరారు. మధ్యాహ్నం ఎండ ఎక్కువగా ఉంటుందని భావించిన ఓటర్లు ఉదయం పూట ఓటు వేయడానికే ఎక్కువ మక్కువ చూపారు. సాయంత్రం ఆరు దాటినా ఉదయం లాగానే పెద్దఎత్తున బారులు తీరి ఓటరు పోలింగ కేంద్రాల వద్ద నిలబడ్డారు. తాడేపల్లి పట్టణంలో సాయంత్రం ఆరు గంటలకు 70 శాతం ఓటింగ్ నమోదైంది. ఇంకా పెద్దఎత్తున పోలింగ్ బూత్‌ల వద్ద ఓటర్లు నిలబడి ఉండటంతో తొమ్మిది గంటల వరకు పోలింగ్ జరిగి 80 శాతం ఓటింగ్ నమోదు కావచ్చని అంచనా వేస్తున్నారు.

పోలీసులు పూర్తిగా వైఫల్యం

ఎన్నికల సందర్భంగా అత్యంత పకడ్బంధీగా విధులు నిర్వర్తించాల్సిన పోలీసులు తాడేపల్లిలో పూర్తిగా వైఫల్యం చెందారు. అసలు పోలీసులు ఉన్నారా అనే విధంగా వైసిపి, టిడిపి కార్యకర్తలు పోలింగ్ బూత్‌లను ఆక్రమించుకునేంత పని చేశారు. ఇరుపార్టీలకు చెందిన సుమారు 20 మంది కార్యకర్తలు కళ్లం వెంకటరెడ్డి జిల్లా పరిషత్ హైస్కూల్ వద్ద గల నాలుగు పోలింగ్ బూత్‌లు, కృష్ణుని గుడి వద్ద రెండు పోలింగ్ బూత్‌లు, తాడేపల్లి మెయిన్ స్కూల్, లంబాడీపేట ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన రెండు పోలింగ్ బూత్‌ల వద్ద ఇరుపార్టీల కార్యకర్తలు యథేచ్ఛగా దగ్గరుండి ఓటర్లకు గుర్తులు చెప్పడంతో పాటు ఓట్లు వేయాలని అభ్యర్థించారు. ఈ క్రమంలో ఇరుపార్టీల కార్యకర్తల మధ్య స్వల్ప ఘర్షణలు చోటుచేసుకున్నాయి. 1380 ఓట్లు ఉన్న పో పోలింగ్ బూత్ వద్ద ఒక పోలీస్ కానిస్టేబుల్‌ను మాత్రమే నియమించారు. నులకపేటలోని ఓ బూత్‌లో తమ ఓటర్లను ఓట్లు అడుగుతున్నారని వైసిపి, టిడిపి కార్యకర్తలు ఘర్షణ పడ్డారు. తాడేపల్లి పశువుల హాస్పిటల్ పోలింగ్ బూత్ వద్ద రాత్రి ఏడు గంటల వరకు కూడా ఓటర్లు బారులు తీరి ఉన్నారు. ఒక ఓటరు ఓటు హక్కు వినియోగించుకుసేందుకు రెండున్నర గంటల సమయం వెచ్చించాల్సి రావడంతో అనేక మంది ఓటర్లు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఉండవల్లిలో పోలింగ్ ఆలస్యం కావడంతో ఓటర్లు టెంట్లు పీకి కిందపడేశారు. అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కొందరు ఓటు వేయకుండానే వెనుదిరిగారు. పోలింగ్ బూత్ వద్ద కనీసం మంచినీటి సౌకర్యం కల్పించలేదు. పశువుల ఆసుపత్రి వద్ద పోలింగ్ బూత్‌లో ఉదయం గంట పాటు ఈవిఎంలు మొరాయించాయి.

పోలింగ్ కేంద్రంలో జొన్నా శివశంకరరావు

మీడియాతో పోలీసుల వాగ్వివాదం

ఉండవల్లి పోలింగ్ కేంద్రంలో టిడిపి, వైసిపి మధ్య జరుగుతున్న ఘర్షణను కవర్ చేయడానికి వెళ్లిన స్థానిక మీడియా ప్రతినిధులపై తాడేపల్లి పోలీసు ఉన్నతాధికారి పరుష పదజాలంతో దూషించారు. వీడియో తీస్తుంటే నెట్టివేసి నేను విధులు నిర్వర్తిస్తున్న ప్రాంతంలో ఫొటోలు తీస్తావా అంటూ విలేకరులను బెదిరించారు. రాయడానికి వీల్లేని విధంగా దూషించిన అధికారిపై చర్యలు తీసుకోవాలని తాడేపల్లి మీడియా ప్రతినిధులు కోరారు.

ఓటు హక్కు వినియోగించుకున్న ప్రముఖులు

ఉండవల్లిలో నివాసం ఉంటున్న మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఆయన సతీమణి భువనేశ్వరి, తనయుడు నారా లోకేష్, ఆయన సతీమణి బ్రాహ్మణి ఉండవల్లి పంచాయతీ కార్యాలయం సమీపంలోని పోలింగ్ బూత్‌లో ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఇండియా వేదిక బలపరిచిన సిపిఎం అభ్యర్థి జొన్నా శివశంకరరావు ఉండవల్లి సెంటర్ పోలింగ్ బూత్‌లో ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఇండియా వేదిక బలపరిచిన అభ్యర్థి జొన్నా శివశంకరరావు, గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి జంగాల అజయ్‌కుమార్ తాడేపల్లి పట్టణంలోని వివిధ పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా శివశంకరరావు మాట్లాడుతూ ఓటర్లకు సరైన సౌకర్యాలు కల్పించలేదన్నారు. కనీసం మంచినీటి సదుపాయం కల్పించలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. పోలింగ్ కేంద్రాల ముందు టెంట్లు వేయకపోవడంతో ఓటర్లు ఇబ్బందులు పడ్డారని తెలిపారు.

సాయంత్రం 6 గంటల తర్వాతా పోలింగ్

ప్రజాశక్తి-మంగళగిరి

మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గం లో ఈఎంవి లు మొరాయించటం, అక్కడక్కడ చెదురు మొదురు సంఘటనలు మినహా సోమవారం జరిగిన పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. పోలింగ్ ఉదయం 7 గంటలకు ప్రారంభమైంది అప్పటికే ఓటర్లు ఓట్లు వేసేందుకు క్యూలో సిద్ధంగా ఉన్నారు. ఈవీఎంలు నిదానంగా పనిచేయటం వలన ఓటింగ్ ప్రక్రియ ఆలస్యంగా జరుగుతున్నది. దీంతో ఓటర్లు కొన్ని పోలింగ్ కేంద్రాల్లో బారులు దీరి పోలింగ్ మందగొడిగా సాగింది. ఇది ఇలా ఉండగా మంగళగిరి పట్టణంలో పలు కేంద్రాల్లో ఓటర్లు బారులు తీరి ఉన్నారు. మంగళగిరి రూరల్ పరిధిలో గ్రామంలో ఈవీఎంలు ఎక్కువ సేపు మొరాయించటం వలన గంటలకు కొద్ది ఓటర్లు వేచి ఉండాల్సి వచ్చింది. వాస్తవానికి పోలింగ్ ముగింపు ఆరు గంటలకే చేయాల్సి ఉంది ఓటింగ్ ప్రక్రియ ఆలస్యం వలన వలన 7,8 గంటల కూడా కొన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ జరుగుతోంది. ప్రధాన అభ్యర్థులు ఓటింగ్ శాతం పెరిగే అవకాశం ఉన్నందున ఎవరికి వారే మాకే లాభం చేకూరుతుందని అంటున్నారు.

తాడేపల్లి రూరల్ మండలంలో

రాజధానిలో ఓటింగ్ ప్రశాంతం

ప్రజాశక్తి - తుళ్లూరు : రాజధాని అమరావతి లో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి.స్వల్ప వివాదాలు మినహా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదు. ఉదయం గం 8.30 లకు ఓటింగ్ ప్రారంభమైంది.సర్వర్లు సక్రమంగా పనిచేయక పోవడంతో మధ్యాహ్నం వరకు ఓటింగ్ మందకొడిగా సాగింది.మధ్యాహ్నం అనంతరం ఓటింగ్ ప్రక్రియ వేగం పుంజుకుంది.సాయంత్రం పోలింగ్ ముగిసే సమయం గం 6 గంటలకు కూడా ఓటు వేసేందుకు ఓటర్లు భారీ సంఖ్యలో క్యూలో నిలుచున్నారు. మండల పరిధిలోని పెదపరిమిలో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి.వైసిపి, టిడిపి కార్యకర్తల మధ్య వాగ్వాదం జరిగింది. సమాచారంతో ఎమ్మెల్యే సుచరిత పెదపరిమితో పాటు తుళ్లూరు,దొండపాడు గ్రామాల్లో పోలింగ్ కేంద్రాల వద్దకు వెళ్లి ఎన్నికల నిర్వహణ పై ఆరా తీశారు.

ప్రజాశక్తి తాడేపల్లి రూరల్

ఎంటిఎంసీ పరిధిలోని తాడేపల్లి రూరల్ గ్రామాలలో సోమవారం ఉదయం 6 గంటల నుండి ఓట్లు వేసేందుకు ఓటర్లు ఆసక్తి చూపుతూ, పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. ఒకవైపు ఎండ వేడిమి ఉంటుందని, త్వరగా తమ ఓట్లు వేసుకుని వెళ్లాలని అధిక సంఖ్యలో మహిళలు, యువకులు పోలింగ్ కేంద్రాల వద్ద కిక్కిరిశారు. వడ్డేశ్వరం, గుండి మెడ, గ్రామాలలో టిడిపి వైసిపి కార్యకర్తలు బాహాబాహీ కి దిగారు. ప్రధానంగా వడ్డేశ్వరం గ్రామంలో నాలుగు పర్యాయాలు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఇప్పటం గ్రామంలో మహిళా బూత్ ఏర్పాటు చేయడం తో పలువురు మహిళలు ఉదయం ఆరు గంటల నుండి పోలింగ్ కేంద్రం వద్దకు చేరుకొని తమ ఓట్లను వినియోగించుకున్నారు. రూరల్ గ్రామాలలో దాదాపుగా 90 శాతం పైబడి ఓట్లు పోలయ్యాయి. ప్రధాన పార్టీలైన వైసీపీ, టిడిపి నాయకులు, కార్యకర్తలు పోలింగ్ కేంద్రాల బయట నిలబడి ఓటర్లను తమకు ఓట్లు వేయాలని ఓటర్లను ప్రభావితం చేశారు. వడ్డేశ్వరం, కుంచనపల్లి గ్రామాలలో కొద్దిసేపు ఈవీఎంలు మొరాయించడంతో ఓటింగ్ ప్రక్రియ మందగోండిగా సాగింది.

సిబిఎస్ఈ ఫలితాల్లో భాష్యం విద్యార్థుల విజయభేరి

ప్రజాశక్తి-గుంటూరు

ఎఐఎస్ఎస్ఈ(సిబిఎస్ఈ) ఫలితాల్లో భాష్యం బ్లూమ్స్ విద్యార్థులు సంచలన ఫలితాలు నమోదు చేశారని భాష్యం విద్యా సంస్థల ఛైర్మన్ భాష్యం రామకృష్ణ పేర్కొన్నారు. సోమవారం విడుదలైన ఫలితాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా రామ్యకృష్ణ మాట్లాడుతూ భాష్యం బ్లూమ్స్ విద్యార్థి ఎస్.హైందవ చంద్రకాంత్ 500 మార్కులకుగాను 484, ఎం.హితేష్ 483, ఎం.హాసిని 483, కె.ప్రీతికారెడ్డి 483, ఎల్.అక్షిత్ 482, బి.తనూష్‌రెడ్డి 482, కె.తనీష్‌సాయి 482, ఆవనిబిస్ట్ 481, పి.అనంత రాఘవేంద్ర 481, టి.కావ్యశ్రీ 480, కె.కార్తికేయన్ 480, డివిఎల్.సుస్మిత 480 వంటి అత్యుత్తమ మార్కులు సాధించారని అన్నారు. 475 ఆపైన 21 మంది, 450 ఆపైన 101 మంది సాధించారన్నారు. ఈ సందర్భంగా ఆయా విద్యార్థులను రామకృష్ణతోపాటు, డైరెక్టర్ భాష్యం హనుమంతరావు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

సిబిఎస్ఈ ఫలితాల్లో కెఎల్‌పి విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక జెకెసి కాలేజి రోడ్డులోని డాక్టర్ కెఎల్‌పి పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ఫిబ్రవరి, మార్చిలో జరిగిన సిబిఎస్ఈ 10వ తరగతి, 12వ తరగతి పరీక్షా ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ చూపారని పాఠశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్ తెలిపారు. 12వ తరగతి ఫలితాల్లో సైన్స్ గ్రూపు ఎంపిసి నుండి 500 మార్కులకుగాను పెరుమాల నాగశ్రీష 488 మార్కులతో ప్రథమ స్థానంలో, ఎంబైపిసి నుండి శ్రీనివాసన్ హసన్ 464 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచిందన్నారు. ఆర్ట్స్ గ్రూపులో హెచ్‌పిజి నుండి గరికపాటి పావని 443, బంక ఆకాశ్ 431 మార్కులు సాధించాన్నారు. 12వ తరగతిలో 122 మంది పరీక్షకు హాజరు కాగా, వందశాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. పదవ తరగతిలో 500 మార్కులకుగాను రాజహంసిని 486, కొండశెట్టి శేషాద్రి సాయి ఆదిత్య 481, షేక్.సుమయా సల్మా 475, మార్కులు సాధించారన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

చింతలపూడిలో టిడిపి, వైసిపి మధ్య ఘర్షణ

ప్రజాశక్తి -పొన్నూరు

పొన్నూరు మండలం చింతలపూడి గ్రామం 249 బూత్ నెంబర్ వైసీపీ అభ్యర్థి అంబటి మురళీకృష్ణ పోలింగ్ సమీక్షలో భాగంగా పోలింగ్ బూత్ లోకి వెళ్లి పోలింగ్ ఎలా జరుగుతుంది అని సమీక్ష చేస్తూ ఉండగా అతనితోపాటు వైసీపీ కార్యకర్తలు నాయకులు బయట ఊరు వాళ్ళు వచ్చారని తెలుగుదేశం పార్టీ అభ్యర్థి నరేంద్ర కుమార్ కుమార్తె ధూళిపాళ్ల నాగ సాయి వై దీప్తి వాగ్వాదానికి దిగింది. దీంతో కొద్దిసేపు పోలింగ్ నిలిచిపోయింది. అనంతరం పోలీసులు రంగ ప్రవేశం చేసి ఇరుపక్షాలని శాంతింప చేసి పోలింగ్ బూత్ ప్రాంగణాల నుంచి అందర్నీ బయటికి పంపించివేసి పోలింగ్ సజావుగా జరిగేటట్టుగా చర్యలు తీసుకున్నారు. పొన్నూరు రిటర్నింగ్ అధికారి లక్ష్మీ కుమారి ఆధ్వర్యంలో పోలింగ్ నిర్వహించారు.

నరసరావుపేటలో ఓటు హక్కు వినియోగించుకున్న వైసిపి అభ్యర్థి గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి , కుటుంబ సభ్యులు

నరసరావుపేటలో ఓటు హక్కు వినియోగించుకున్న టిడిపి అభ్యర్థి డాక్టర్ అరవిందబాబు, కుటుంబ సభ్యులు

ఓటు హక్కు ఉపయోగించుకున్న అభ్యర్థులు, ప్రముఖులు

చిలకలూరిపేటలో పోలింగ్ సరళిని పరిశీలిస్తున్న వైసిపి అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు

మంగళగిరిలోని సికె జూనియర్ కాలేజీలో ఓటేసిన వైసిపి అభ్యర్థి ఎం.లావణ్య

గుంటూరులోని లిటిల్ ఫ్లవర్స్ స్కూలులో ఓటేసిన టిడిపి అభ్యర్థి గల్లా మాధవి

గుంటూరులోని స్తంబాల గరువులో ఓటు హక్కు ఉపయోగించుకున్న విడదల రజిని

పిడుగురాళ్ల మండలం పండితువారిపాలెంలో ఓటేసిన కాంగ్రెస్ అభ్యర్థి తియ్యగూర యలమందరెడ్డి

ఓటు హక్కు ఉపయోగించుకున్న మాచర్ల టిడిపి అభ్యర్థి బ్రహ్మారెడ్డి

గుంటూరులో ఓటు హక్కు ఉపయోగించుకున్న కలెక్టర్ దంపతులు

ఓటు హక్కు వినియోగించుకున్న పల్నాడు జిల్లా కలెక్టర్

ఓటు హక్కు ఉపయోగించుకున్న నరసరావుపేట ఎంపి అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్

బుర్రిపాలెంలో ఓటు హక్కు ఉపయోగించుకున్న గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్

గుంటూరులో ఓటు హక్కు ఉపయోగించుకున్న ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, కుటుంబ సభ్యులు

తాడేపల్లిలో ఓటు హక్కు ఉపయోగించుకున్న సమాచార హక్కు చీఫ్ కమిషనర్ ఆర్ మహబూబ్ బాషా దంపతులు

గుంటూరులో ఓటు హక్కు ఉపయోగించుకున్న నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు

పొన్నూరు మండలం చింతలపూడిలో ఓటేసిన టిడిపి అభ్యర్థి ధూళిపాళ్ల నరేంద్రకుమార్ కుటుంబం

ఫిరంగిపురంలోని సెయింట్ ఆన్స్ గరల్స్ హైస్కూలులో ఓటేసిన వైసిపి అభ్యర్థి మేకతోటి సుచరిత

తెనాలిలో ఓటు వేసిన ఎమ్మెల్యే శివకుమార్

వినుకొండలో ఓటు వేసిన బొల్లా బ్రహ్మనాయుడు దంపతులు

వినుకొండలో ఓటు హక్కు ఉపయోగించుకున్న టిడిపి అభ్యర్థి జీవీ ఆంజనేయులు దంపతులు

సత్తెనపల్లిలోని హోలీ ఫ్యామిలీ స్కూల్ లో ఓటేసిన టిడిపి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ

గుంటూరులోని బ్రహ్మనందరెడ్డి స్టేడియం పోలీస్‌స్టేషన్ వద్ద వైసిపి అభ్యర్థి నూరి ఫాతిమా

సత్తెనపల్లిలో ఓటేసిన వైసిపి అభ్యర్థి అంబటి రాంబాబు దంపతులు

చిలకలూరిపేటలో ఓటు వేసిన కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి రాధాకృష్ణ

పెదకూరపాడు మండలం 75 తాళ్లూరులో ఓటేసిన ఎమ్మెల్యే అభ్యర్థి నంబూరు శంకరరావు

పొన్నూరు మండలం మామిళ్లపల్లిలో ఓటేసిన వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి మురళి

తెనాలిలోని కొత్తపేట శ్రీ దొడ్డపనేని ఇందిరా మున్సిపల్ పాఠశాలలో ఓటేసిన జనసేన అభ్యర్థి నాదెండ్ల మనోహర్

ఓటేద్దాం పదండి...

గుంటూరు, పల్నాడు జిల్లాల్లో వృద్ధులు, వికలాంగులు ఉత్సాహంగా ఓటు వేయడానికి కుటుంబ సభ్యుల సహాయంతో పోలింగ్ కేంద్రాలకు తరలారు.

ఈపూరు మండలంలో

పొన్నూరులో ఓటేసిన గుంటూరు పార్లమెంట్ స్థానం వైసిపి అభ్యర్థి కిలారి రోశయ్య దంపతులు